## మావోయిస్టుల కుట్ర భగ్నం చేసిన పోలీసులు



2 లో


# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 10 | జూన్ | 2024 | పేజీలు : 8


# గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతం

**గ్రూప్-1 పరీక్ష కేంద్రాలను సందర్శించి పరిశీలించిన కలెక్టర్లు, సిపి, ఎస్పీలు**

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 09, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లా లో అదివారం నిర్వహించిన గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష టిజిపిఎస్సీ నిబంధన ప్రకారం పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షను నిర్వహించారు. గ్రూప్ -1 పరీక్ష కేంద్రాల ను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు , వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా లు అధికారలతో కలిసి సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అభ్యర్థుల హాజరు ను , పరీక్ష కేంద్రంలోని సిసి టీవీల పని తీరును పరిశీలించారు. రోల్ నెంబర్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు తదితర అంశాల ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్ష కేంద్రం లో ఉన్న మౌలిక వసతుల వివరాల ను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు వాసే అభ్యర్థు ల కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని , ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడాలని ఇన్విజిరేటర్ల కు సూచించారు. అభ్యర్థుల హాజరు కోసం బయోమెట్రిక్ విధానం అమలు చేస్తున్న నేపథ్యం లో పరీక్ష కేంద్రాల్లో అందుకు అవసరమైన పరికరాలను ఏర్పాట్లు చేశారు. ప్రతి సెంటర్ వద్ద పోలీస్ బందోబస్తు , వైద్య సిబ్బంది , టెక్నికల్ సిబ్బంది ఉండేలా చర్యలు చేపట్టారు. అంతేకాకుండా సినియర్ అధికారులతో పాటు ప్లయింగ్ స్క్వాడ్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్ల ను నియమించారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్ష నిర్వహించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తు పకడ్బందీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రాథమిక చికిత్స అందించేలా వైద్య బృందాల ను ఏర్పాటు చేశారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు.

















# మావోయిస్టుల కుట్ర భగ్నం చేసిన పోలీసులు

వెంకటాపురం నూగూరు జూన్ 9 సూర్యా మేజర్ న్యూస్ : ములుగు జిల్లాలో మావోయిస్టుల కుట్ర భగ్నం చేసిన పోలీసులుసాధారణ ప్రజలు తిరిగే కాలి బాటలో పెట్టిన మందుపాతరను కనిపెట్టి నిర్వీర్యం చేశారు. వీరభద్రవరం గ్రామ సమీప అడవి ప్రాంతంలో రెండు రోజులుగా పోలీసులు తనిఖీలు చేపట్టారు మందుపాతరలను బాంబ్స్ క్యాడ్ బృందాలు గుర్తించి నిర్వీర్యం చేశారు మావోయిస్టుల కారణంగా ఎటువంటి ప్రమాదం జరగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ నిషేధిత సీపీఐ మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను గుర్తించడమే లక్ష్యంగా సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరభద్రవరం గ్రామ సమీప అడవి ప్రాంతంలో ప్రజలు తిరిగే కాలి బాటల వెంబడి మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను గుర్తించారు. వాటిని సురక్షితంగా నిర్వీర్యం చేశారు. మరో పేలిన మూడు మందు పాతర వద్ద మూగజీవాలు మృతి చెందడాన్ని పోలీసులు గుర్తించారు. మావోయిస్టు తమ స్వార్థ ప్రయోజనాల కోసం మందు పాతరలు అమర్చడం ద్వారా అమాయక ప్రజలు వన్యప్రాణులు పెంపుడు జంతువులు బలి అవుతున్నాయని ఆదివాసీ నివాసాలు అడవి ప్రాంతాల్లో అమర్చిన మందు పాత్రలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు మావోయిస్టులకు ప్రజలు ఎవరు సహకరించొద్దని సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు అందజేయాలని కోరారు.









## సోనియా గాంధీ, రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిసిన డాక్టర్ కావ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి,జూన్ 09, మేజర్ న్యూస్: ఢిల్లీ లోని పార్లమెంట్ సెంట్రల్ హాల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ , రాహుల్ గాంధీని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోక్ సభ ఎన్నికలలో వరంగల్ పార్లమెంట్ స్థానం నుండి అత్యధిక మెజారిటితో విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్య ను సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రూప్ 1 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన సిపి



హనుమకొండ , జూన్ 9, మేజర్ న్యూస్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్1 పరీక్ష ఆదివారం నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గ్రూప్ 1 పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో పోలీస్ బందోబస్త్ ఏర్పాట్ల ను పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో పాటు అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన కనీస వసతులపై సిపి ఆరా తీశారు. ఆయన వెంట పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# పరకాలలో బిజేపి విజయోత్సవ సంబరాలు



పరకాల, జూన్ 09, మేజర్ న్యూస్: భారత దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ మూడోవ సారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్బంగా ఆదివారం పరకాల పట్టణంలో బిజేపి నేతలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. బిజేపి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో బాణ సంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజేపి నేతలు మాట్లాడుతూ కేంద్రంలో మూడో సారి బిజేపి అధికారంలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తెలంగాణలో బిజేపి అనూహ్యంగా పుంజుకొని ఎనిమిది స్థానాల్లో విజయం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. కాంగ్రెస్ , బీఆర్ఎస్ అనేక అసత్య ప్రచారాలు చేసినప్పటికి ప్రజలు నమ్మలేదని తెలిపారు. బిజేపి, ప్రధాని నరేంద్ర మోడీని తెలంగాణ ప్రజలు ఆశీర్వదించారని చెప్పారు. కార్యక్రమంలో కాచం గురుప్రసాద్, దేవునూరి మేఘనాథ్, మేకల రాజవీరు, చందుపట్ల రమణారెడ్డి, దగ్గు విజేందర్ రావు, గాజుల నిరంజన్ కుక్కల విజయ్ కుమార్, మారేడుగొండ భాస్కరాచారి , బాసాని సోమరాజు, పిట్ట వీరస్వామి, జంగేటి సారంగపాణి, నాగెల్లి రంజిత్ , నరసింహ, సూర్య వెనిశెట్టి రాజేష్ ఆకుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.







## మృతున్ని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వేలేరు జూన్ 09 సూర్య న్యూస్ : హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామానికి చెందిన బట్టు రాజయ్య అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యాన్ని కల్పించారు.అనంతరం మృతుడి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో ఎంపీటీసీ బాల్నే వెంకటేశ్వర్లు, మండల ఇంచార్జి మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోదల రాజిరెడ్డి ,కూడా మాజీ డైరెక్టర్ బిల్లా యాదగిరి,గ్రామ శాఖ అధ్యక్షుడు తెల శ్రీకాంత్ బొజ్జ రవీందర్, బొజ్జ రాజు తదితరులు పాల్గొన్నారు

## నేటి నుండి సునీత ఫిల్లింగ్ స్టేషన్లో సిఎన్ జి సేవలు




గణపురం జూన్ 09 మేజర్ న్యూస్ సూర్య:మండలంలో ని చెల్పూర్ సునీత ఫిల్లింగ్ స్టేషన్ లో సోమవారం నుండి అధికారికంగా కార్లు ఆటోల సౌకర్యార్థం సిఎన్ జి గ్యాస్ సేవలు ప్రారంభం కానున్నాయి. మెగా కంపెనీ ఆధ్వర్యంలో గ్యాస్ సేవలు వాడుకలోకి రానున్నాయి. గతంలో గ్యాస్ వినియోగించే వాహనాలు వరంగల్ వెళ్లాల్సి వచ్చేది జయశంకర్ జిల్లాలో మొట్టమొదటిసారిగా సునీత ఫిల్లింగ్ స్టేషన్ ను ఎంపిక చేసి గ్యాస్ సేవలను ప్రారంభించనున్నారుదీంతో వాహనదారులకు ఎంతో మేలు కలుగుతుందని సునీత ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు లక్కం ప్రభాకర్ తెలిపారు. ఈ అవకాశాన్ని వాహనదారులు సోమవారం నుండి సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మృతుడి కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సహాయం



చెన్నారావుపేట జూన్ 9 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట ఆటో యూనియన్ సభ్యుడు జల్లి గ్రామానికి చెందిన సింగారపు ప్రవీణ్, ప్రదీప్ కుమార్ ల తండ్రి జంగిలి ఎలీషా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబానికి చెన్నారావుపేట ఆటో యూనియన్ తరుపున రూ. 10వేల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు గుర్రపు బిక్షపతి, ఉపాధ్యక్షులు వైనాల రాజేష్, క్యాషియర్ కందిక శేఖర్, గౌరవ అధ్యక్షులు బండారి సత్యం, సలహాదారులు వంగపండ్ల రాజు, సభ్యులు మల్లయ్య, సుంకరి రాంప్రసాద్, సురేష్, వల్ల ఉపల్లయ్య, కరెడ్ల శివ, ప్రశాంత్, భాస్కర్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



### ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఉప్పునూతుల లింగమూర్తి

చెన్నారావుపేట జూన్ 9 (సూర్య మేజర్ న్యూస్): ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఉప్పునూతుల లింగమూర్తి అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు చెన్నారావుపేట మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.ఎన్నికల కోడ్ ముగిసినందున ఉద్యమకారుల హామీలపై దృష్టి సారించి మేనిఫెస్టోలో పొందుపరచిన విధంగా 250 గజాల ఇంటి స్థలంతో పాటు, నెలకు 30 వేల గౌరవ వేతనం లేదా పెన్షన్ ద్వారా ఉద్యమకారులకు సముచిత గౌరవం ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి కొడగాని రాజవీరు, గౌరవ మండల అధ్యక్షులు అంగోతు వీరాసింగ్, మండల కార్యదర్శి మెడిద లక్ష్మణ్ రెడ్డి, కోశాధికారి సింగారపు సునీల్ కుమార్, బానోత్ గణేష్, నూకల ముత్తయ్య, శీలం రాజు, మైదం పోశాలు, తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ



చెన్నారావుపేట జూన్ 9 (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయంగా బియ్యాన్ని పంపిణీ చేశారు. మండలంలోని జల్లి గ్రామానికి చెందిన సింగారపు ఎలీషా గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబానికి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బాదావత్ బాలు ఆర్థిక సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందించారు. అనంతరం మృతుడి కుమారుడు సింగారపు ప్రదీప్ కుమార్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంబాల రవి, శ్రీను, రజనీకర్ రెడ్డి, వెంకన్న, విజేందర్, దేవేందర్, శ్రీనివాస్, ఒరుగంటి వెంకన్న, బాబు, భద్ర స్వామి, కృష్ణ, మహేందర్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## జనగాం జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పరీక్ష



జనగామ జూన్ 8 మేజర్ న్యూస్ సూర్య: గ్రూప్ -1 పరీక్షలకు జనగాం జిల్లా నుండి 3 వేల 697 మంది దరఖాస్తు చేసుకున్నట్లు సంబంధిత జిల్లా అధికారులు తెలిపారు.ఆదివారం జరిగిన ఈ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా పురుషులు 2 వేల244 కు 1 వేయి 806 మంది,మహిళలు 1 వేయి 453 మందికి 1 వేయి 143 మందిహాజరైనట్లు వారు వివరించారు.మొత్తం 2 వేల 949 మంది హాజరై 748 మంది గైర్హాజరు కావడంతో హాజరు 79.77 శాతం నమోదైనట్లు,జిల్లాలో ప్రశాంతంగా పరీక్ష ముగిసిందని అధికారులు తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి



నెక్కొండ జూన్ 09 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండ మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో సుదారి మేస్త్రి వద్ద కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న ఓ వివాహిత మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ ఆదివారం తెలిపారు. స్థానిక ఎస్సీ కాలనీలో సుతారి మేస్త్రి తురక వెంకటేశ్వర్లు వద్ద కొంతకాలంగా నెల్లూరు జిల్లా ఉదయగిరి ప్రాంతానికి చెందిన మహమ్మద్ మీరా ,అరాఫత్ అలీ దంపతులు సుతారి కూలి పనిచేస్తున్నారు. శనివారం రాత్రి అరాఫత్ అలీ ,మీరా (45) గొడవపడ్డారు. భవనం పై పడుకొని నిద్రిస్తున్న సమయంలో గొడవ పడుతుండడంతో సహచర కూలీలు సుతారి మేస్త్రీ వెంకటేశ్వర్లు వారిని వారించారు. దీంతో గొడవ సద్దుమణిగింది.ఆదివారం ఉదయం కూలీలను నిద్రలేపేందుకు వెంకటేశ్వర్లు భార్య భవనం పైకి వెళ్లి చూడగా మహమ్మద్ మీరా చనిపోయి ఉన్నట్లు గుర్తించింది. ఆ సమయంలో అక్కడ అరాఫత్ కనిపించలేదు. మృతురాలి శరీరంపై ఎక్కడా గాయాలు కూడా లేవని పోలీసులు చెప్పారు మేస్త్రి వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# భీర్సా ముండా 124వ వర్ధంతి

వెంకటాపురం నూగూరు జూన్ 9 సూర్యా మేజర్ న్యూస్ : ఆదివాసి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు శ్రీభగవా న్ దాస్ భీర్సా ముండా 124వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆదివారం ఆదివాసి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ఆదివాసీల అస్తిత్వం ఉద్యమాల పోరాట మన్యం వీరుడు బ్రిటిష్ సైన్యాన్ని గడగడ లాడించిన పోరాట ధీరుడు బిర్సా ముండా ఆయన ఉద్యమ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ఆదివాసి సమాజం కోసం ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. భారత రాజ్యాంగంలో ఆదివాసులకు





కల్పించిన హక్కులు,చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మన్యం వీరుడు భీర్సా ముండా ఉద్యమ స్ఫూర్తితో గెరిల్లా పోరాటాలు ఆదివాసులు చేయాల్సిన సమయం ఆసన్నమైందని వారు యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రారావు ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ ,తుడుం దెబ్బ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు చింత సోమరాజు, పూనెం మునేశ్వరరావు ,వాసం కుమార్, తాటి అశోక్, కుర్సం శంకర్, ప్రసాద్, స్వాతి ,నందిని, బద్రి, ఆదివాసి యువత తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా చైతన్యానికి ప్రతిక రామోజీరావు



వెంకటాపురం నూగూరు జూన్ 9 సూర్య మెజర్ న్యూస్ : రామోజీరావు మృతికి వెంకటాపురం మండలంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం తెలిపి నివాళులర్పించారు. రామోజీరావు మరణం పత్రిక రంగానికి, అక్షరానికి కొత్త పుంతలు నేర్పిన రామోజీరావు మృతి తీరని లోటు అన్నారు వ్యవస్థలో మంచి మార్పులకు ఆయన కృషి ఎంతో ఉందన్నారు పత్రికా రంగంలో అస్తమించని సూర్యుడు రామోజీరావు అని పాత్రికేయులు కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రవీణ్, నరసింహ చారి సంతోష్ కుమార్, రాంబాబు, శ్యామ్, రాజేంద్రప్రసాద్, అనిల్ ,వికాస్, అశోక్, శ్యామ్, రాంబాబు, బి.అశోక్, గణేష్, అభి, చంటి పాల్గొన్నారు

## సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళాల సేకరణ



పర్వతగిరి (జూన్ 9 )సూర్య న్యూస్: పర్వతగిరి మండలం వడ్లకొండలో రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కొరకు అనంతారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ తౌటి దేవేందర్-శ్రీలత, అనంతారం వాస్తవ్యులు తమ వంతు సహాయంగా విరాళం 25,116/- అక్షరాల ఇరవై అయిదు వెయ్యిల నూట పదహార్లు నగదు రూపకంగా ఇచ్చినారు. వారిని వారి కుటుంబ సభ్యులను ఆ భగవంతుడు ఎల్లవేళలా చల్లగా చూడాలని గ్రామస్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ మాజీ సర్పంచ్ అమ్మడగాని రాజు యాదవ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

గీసుగొండ జూన్ 9 (సూర్య): ఎలుకుర్తి హవేలి గ్రామానికి చెందిన కొత్తకొండ కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈ విషయం తెలుసుకున్న ఆర్ సి సి ఫౌండర్ రేవంత్ రాథోడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సోషల్ మీడియా నాయకులు ఐలోని అభిషేక్ ,కాకతీయ యూనివర్సిటీ నాయకులు బోడ హరినాయక్ ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పరీక్ష కేంద్రాలలోమొబైల్ కౌంటర్ ఏర్పాటు చేయక పోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు

**దూర ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థులకు ఇబ్బందికరంగా మారిన గ్రూప్ వన్ ఎగ్జామ్స్ సెంటర్స్**



తొర్రూరు జూన్ 9మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ పట్టణంలోని ఆదివారం రోజు గ్రూప్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రూప్ వన్ పరీక్ష రాయడానికి దూర ప్రాంతాల నుంచి ఎక్కడి నుంచో సెంటర్లకు వచ్చి పరీక్ష రాయడం జరుగుతదని. పరీక్ష రాసి సెంటర్లో మొబైల్స్,



బ్యాగ్స్ పెట్టుకుండే వీలుగా పలు పరీక్ష సెంటర్లలో కౌంటర్లను ఏర్పాటు చేయకపోవడం వల్ల చాలా ఇబ్బందికరంగా మారిందని పరీక్ష రాయడానికి వచ్చిన అభ్యర్థులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు

## నెక్కొండ హైస్కూల్ టీచర్ కిషోర్‌కు ఇస్రో ఆహ్వానం

**ఐదు రోజుల శిక్షణకు అవకాశం**



నెక్కొండ జూన్ 9 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు పూస కిషోర్కు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫర్ రిమోట్ సెన్సింగ్ ఇస్రో ఆధ్వర్యంలో ఐదు రోజుల శిక్షణకు అవకాశం దక్కింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ ఐ ఐ ఎస్ ఆర్ సంయుక్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఆన్లైన్లో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానించింది. స్థానిక ఉన్నత పాఠశాలలో హిందీ పండితుడిగా పనిచేస్తున్న కిషోర్ హిందీ బోధనతోపాటు సైన్స్ అండ్ టెక్నాలజీ, స్కూల్ ఇన్నోవేటివ్ ఛాలెంజెస్ తదితర కార్యక్రమాలలో కొన్నేళ్లుగా చురుకుగా పాల్గొంటూ శాస్త్ర సాంకేతిక అంశాలపై తన ఆసక్తిని కనబరుస్తుంటారు. ఈ క్రమంలో జూన్ 10 నుంచి 14 వరకు ఐదు రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి కిషోర్ కి అవకాశం దక్కింది. స్పేస్ టెక్నాలజీ- దాని అనువర్తనాలు అనే అంశంపై ఈ శిక్షణ కార్యక్రమం కార్యక్రమం కొనసాగనుంది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సంసింగ్ ఆన్లైన్ శిక్షణ కార్యక్రమానికి కిషోర్ కి అవకాశం రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కిషోర్ ను స్టేట్ కన్స్యూమర్స్ కౌన్సిల్ వైస్ చైర్మన్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ తదితరులు అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**బడిబాటలో టీచర్ల ప్రచారం**



నెక్కొండ జూన్ 09 మేజర్ న్యూస్ (సూర్య): మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొంటూ ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహి స్తున్నారు. నెక్కొండ మండలంలోని అప్పలరావుపేట హై స్కూల్ ఉపాధ్యాయులు ఆవాస ప్రాంత పరిధిలో ఎస్సీ కాలనీలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందించారు. ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను వివరించి ఈ సేవలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్, భూలక్ష్మి, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



డీఈఓ రామారావు

## బడిబాట కార్యక్రమాన్ని సందర్శించిన డీఈఓ

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కృషి చేయాలి

## అటవీ శాఖ అధికారి ఏసీఎఫ్ ఎసల్ల అప్పయ్య



కేసముద్రం,జూన్ 9, మేజర్ న్యూస్ (సూర్య): బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని జడ్పీ హైస్కూల్ ఆధ్వర్యంలో గ్రామంలో డ్వాక్రా మహిళలు,పిల్లలు, ఉపాధ్యాయ బృందంతో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా బడిబాట కార్యక్రమాన్ని డీఈఓ రామారావు సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.విజయ సుశీల అధ్యక్షతన పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..పాఠశాలలో పిల్లలను చేర్పించడంతో పాటు ఫలితాలు కూడా ముఖ్యమైనవి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు భవిష్యత్తులో బాగా రాణిస్తారని తెలిపారు. పిల్లలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రాముఖ్యత వహిస్తారని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు, నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని డీఈఓ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కృషి చేయాలి..

### అటవీ శాఖ అధికారి ఏసీఎఫ్ ఎసల్ల అప్పయ్య...

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉప్పరపల్లి గ్రామ నివాసి, అటవీ శాఖ అధికారి, హెచ్ యు డీ ఏ ఏసీఎఫ్ ఎసల్ల అప్పయ్య పిలుపునిచ్చారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నిర్వహించిన ర్యాలీ సందర్భంగా ఏ సీ ఎఫ్ అప్పయ్య మాట్లాడుతూ.. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడలలో చేర్పించడానికి డ్వాక్రా, సమైఖ్య సంఘాల మహిళలు ముందుకు రావడం సంతోషదాయకం అని, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సమైక్య కోఆర్డినేటర్, సీఏ సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల వెంకటేశ్వర్లు, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీరామోజు మహేశ్వర చారి,కోమల, అరుణ,నారాయణమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, ఎం.రవీందర్,ఆర్.కోటేశ్వర్లు,ఆర్.ఏకాంబరం,ఏ.సంపత్ రెడ్డి, కృష్ణ మోహన్, బి.దురేష్,మహమ్మద్ అలీ, పీ ఈ టీ కొప్పుల శంకర్. తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి కార్యక్రమం పునఃప్రారంభం

జనగాం జూన్ 9 మేజర్ న్యూస్ సూర్య: అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉండటంతో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేసి నట్లు, ఎన్నికలు పూర్తయినందున ప్రభుత్వం ఎన్నికల కోడ్ తొలగిం చడంతో ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభిస్తున్నట్లు జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ తెలిపారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 10 వ తేదీ సోమవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రజలు తమ సమస్యల పరిష్కరించుకునేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని ఉపయోగించు కోవాలని ఆయన తెలిపారు.

## ఆర్పీలకు ఇవ్వవలసిన రేమ్యునరేషన్ తక్షణమే ఇవ్వాలి

### డిటిఎఫ్ మండల అధ్యక్షుడు రాజు



నెల్లికుదురు జూన్ 9 మేజర్ న్యూస్(సూర్య) ట్రెనింగ్ లో ఆర్పీలకు ఇవ్వవలసిన రెమ్యూ నరేషన్ తక్షణమే ఇవ్వాలని డి టి ఎఫ్ మండల అధ్యక్షులు మండల రాజు అన్నారు. ఆదివా రంమండల కేంద్రంలో విలేకరు లతో మాట్లాడుతూగత సంవత్స రంజూలైలోఇచ్చిన ఎఫ్ ఎల్ఎన్ ట్రైనింగ్ లో ఆర్పీలుగా వ్యవహ రించిన ఉపాధ్యాయులకు ఎకౌం ట్లో వేస్తామంటున్నమాట మాట గానే మిగిలిందని11 నెలలు గడిచినవారికి రావాల్సిన డబ్బులుజిల్లా డీఈవోవేయలేదనిమండల డిటిఎఫ్ శాఖప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందనిఅన్నారు.తక్షణమే వారి డబ్బులుఅంది ఇవ్వాలని లేని పక్షంలో కలెక్టర్ కి ఫిర్యాదుచేయడం జరుగుతుందని డిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ పెరుమాండ్ల యాదగిరి,ప్రధాన కార్యదర్శి బోనగిరి కుమారస్వామి డిమాండ్ చేశారు.

## పీఎం నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన హెచ్ ఎం రమేష్



కేసముద్రం, జూన్ 9 ,మేజర్ న్యూస్ (సూర్య):భారత దేశ ప్రధాన మంత్రి గా నరేంద్ర మోడీ జూన్ 9వ, తేదీన చేసిన ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాన మంత్రి కార్యాలయం ఆదేశాల మేరకు దూరదర్శన్ ఢిల్లీ వారు ఈ 8వ, తేదీన తనకు ఆహ్వానం పంపగా,తాను హాజరైనట్లు మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలంలోని నర్సింహుల గూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొడిపాక రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కొడిపాక రమేష్ మాట్లాడుతూ..ఈ ఆహ్వానం నా తల్లిదండ్రుల ( కొడిపాక అరుణ సామ్రాజ్యం) జీవన విధానం ద్వారా నాలో వచ్చిన మార్పులు నిదర్శనం అన్నారు. అలాగే మోడీ తల్లి అయిన హీరాబెన్ మాత యొక్క సూక్తి...పనిచేయి బుద్ధితో జీవించు శుద్ధితో.... నిరంతరం నా మనస్సులో నన్ను మంచి వైపుకు మారుస్తూ వస్తుందని తెలిపారు.ఈ అవకాశం కల్పించిన భరత మాత ముద్దుబిడ్డ మన ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి నమస్సుమాంజలులు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# గ్రూప్ 1 ప్రిలిమ్స్ ప్రశాంతం

మహబూబాబాద్ ప్రతినిధి, జూన్9, మేజర్ న్యూస్(సూర్య): మహబూబా బాద్ జిల్లాలో ఆదివారం నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష టీజీపీఎస్సీ నిబంధన ననుసరించి పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.జిల్లాలో 12 సెంటర్లలలో నిర్వహించిన గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ఎగ్జామ్ ప్రశాంతంగా జరిగిందని, బయో మెట్రిక్ అటెండెన్స్ కూడా ఎలాంటి సాంకేతిక సమస్యలు లేకుండా హాజరైన ప్రతి అభ్యర్థి అటెండెన్స్ బయిమెట్రిక్ ద్వారా తీసుకోవడం జరిగిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.గ్రూప్1 ప్రిలిమ్స్ నిర్వహణలో మొత్తం అభ్యర్థులు





4412 గాను 3377 మంది అభ్యర్థులు హాజరయ్యారని కలెక్టర్ పేర్కొన్నారు. టీజీపీఎస్ నిబంధన మేరకు గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.గ్రూప్ -1 పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఎస్పీ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గ్రూప్ -1 పరీక్ష కేంద్రాలను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ సందర్శించారు. జిల్లాలోని అన్ని సెంటర్లలో ప్రశాంతంగా కొనసాగుతున్న గ్రూప్-1 పరీక్ష పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు.

# రాజ్యాధికారం కోసం గౌడ్స్ పోరాడాలి



## కౌండిన్య గౌడ సంఘం మండల అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్

కేసముద్రం, జూన్ 9 ,మేజర్ న్యూస్ (సూర్య): కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం, కేసముద్రం మండలం 17వ సర్వసభ్య సమావేశం ఆదివారం సంఘం సొంత భవనం అమీనాపురంలో చిర్ర యాకాంతం గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. గౌడ కమ్యూనిటీ అన్ని రంగాలలో ఎదగాలని జనాభా దామాషాను అనుసరించి రాజ్యాధికారంలో వాటా కోసం పోరాడాలని, సర్వాయి పాపన్న స్ఫూర్తి తో రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ఆ దిశగా ముందుకు వెళ్లాలని తెలిపారు. కేసముద్రం మండలంలో గౌడ కులస్తులంతా ఐకమత్యంతో ఉండాలని పరస్పరం సహకరించు కోవాలని కోరారు. ప్రధాన కార్యదర్శి చీకటి వెంకట్రాం నరసయ్య గౌడ్ ఈ సంవత్సరానికి సంబంధించి ప్రధాన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టగా,కోశాధికారి ఊటుకూరి అశోక్ గౌడ్ ఈ సంవత్సరానికి సంబంధించి ఆదాయ వ్యయములకు సంబంధించిన నివేదికను ప్రవేశపెట్టారు.సభ్యులందరూ పై నివేదికలపై చర్చలో పాల్గొని ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ఇంకా ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు తండ వెంకన్న గౌడ్, సహాయ కార్యదర్షులు సామకూరి నరసయ్య గౌడ్, బొగ్గుల నాగయ్య గౌడ్, ముఖ్య సలహాదారులు చింతనూరు వెంకన్న గౌడ్ చీకటి వేలాద్రి గౌడ్, మోడెం రవీందర్ గౌడ్, రావుల మల్లేశం గౌడ్, తాళ్లపల్లి వెంకన్న గౌడ్ తోపాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్లకు సహకరిస్తున్న పురపాలక అధికారులు, సబ్ రిజిస్టర్

## పరకాల మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ దేవునూరి రమ్యకృష్ణ మేఘనాథ్

పరకాల, జూన్ 09, మేజర్ న్యూస్: పరకాల పట్టణంలో అక్రమ వెంచర్లకు పరకాల పురపాలక అధికారులు, సబ్ రిజిస్టర్లు సహకరిస్తున్నారని పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, 4వ వార్డు కౌన్సిలర్ దేవునూరి రమ్యకృష్ణ మేఘనాథ్ ఆరోపించారు. పరకాల పట్టణంలో ఒక సామాన్యుడు తనకు వారసత్వం గా వస్తున్న పురాతన ఇండ్లను కాని, ఇంటి స్థలాలను కానీ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే ఇంటి పరిమిషన్ కాపీలు అంటూ నానా కారణాలతో ఇబ్బందులు పెడుతున్నారని చెప్పారు. అక్రమ వెంచర్ల లోని ప్లాట్లు మాత్రం ఎటువంటి అడ్డంకులు లేకుండా సాఫీగా రిజిస్ట్రేషన్లు అవుతున్నాయని తెలిపారు. అధికారుల సహాయంలేకుండా బహిరంగంగా పట్టణంలో ప్లాట్లు పెట్టి ఏ విధంగా అమ్మ గలుగుతున్నారని ఏ విధంగా రిజిస్ట్రేషన్లు అవుతున్నాయని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులకు లేదా అన్నారు. సామాన్య పౌరులు తమ పురాతన ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే ఎక్కడా లేని విధంగా ఇంటి పరిమిషన్ కాఫీ అడుగుతున్నారని నాకు తెలిసి ఇలాంటి మెలికలు రాష్ట్రంలో ఏ రిజిస్ట్రేషన్ ఆఫీసులో కూడా లేదని తెలిపారు. సామాన్యుడికి ఇన్ని మెలికలు పెడుతున్న సబ్ రిజిస్టర్ ఫీసులో ఎలాంటి అనుమతులు లేని అక్రమ వెంచర్లలో ప్లాట్లు ఏ విధంగా రిజిస్ట్రేషన్ అవుతున్నాయని ప్రశ్నిం చారు. హనుమకొండ రోడ్డులో అక్రమ వెంచర్ గురించి గతంలో పలు మార్లు పురపాలక అధికారుల దృష్టికి తీసుక వెళ్లిన నామ మాత్రపు చర్యలు తప్ప వాటిని అడ్డుకోవడానికి తీసుకున్న చర్యలు శూన్యమన్నారు. ఇకనైనా పురపాలక అధికారులు సబ్ రిజిస్టర్ ఆఫీస్ అధికారులు స్పందించి అక్రమ ప్లాట్ల విక్రయానికి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా పోరాటానికి సిద్దంగా ఉంటామని దేవునూరి రమ్యకృష్ణ మేఘనాథ్ తెలిపారు.

# వికసిత్ భారత్ నిర్మాణమే మోడీ లక్ష్యం

## కేంద్ర మంత్రులు ,ఎంపిలు, ఎమ్మెల్యేల సహకారంతో ఓరుగల్లు అభివృద్ధికి కృషి చేస్తాం

## బిజేపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మా రెడ్డి

## భారత దేశ ప్రధానిగా మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం సందర్భంగా విజయోత్సవ సంబరాలు

హనమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 09, మేజర్ న్యూస్ : నమో 3.0 లో వికసిత్ భారత్ నిర్మాణమే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యమని బిజేపి హనుమకొండ జిల్లా అధ్య క్షురాలు రావు పద్మ అన్నారు. మూడోవ సారి భారత దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఆదివారం హనుమకొండ చౌరస్తాలో బిజేపి శ్రేణులు బాణ సంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లడుతూ కేంద్రంలో మూడోసారి బిజేపి అధికారంలోకి రావడం సంతోషంగా ఉందన్నారు.ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తెలంగాణ లో బిజేపి అనూహ్యంగా పుంజుకొని ఎనిమిది స్థానాల్లో విజయం సా. దించడం గర్వంగా ఉందన్నారు. బిజేపి పార్టీ ఒక ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థగా ప్రజల ముందుకు రావడం జరిగిందని తెలిపారు. ఎంపి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదని వారి కంచుకోటలు కూడా కుప్పకూలినాయని పేర్కొన్నా



రు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 6 నెలలలోనే కాంగ్రెస్ పార్టీ పై ప్రజలలో పూర్తి వ్యతిరేకత ఉందని ఎంపి ఎన్నికల ఫ లితాలతో నిరూపితమైందని చెప్పారు. బిజేపిని నరేంద్ర మోడీ ని తెలంగాణ ప్రజలు ఆశీర్వదించారని అన్నారు. కేంద్ర మంత్రులు, బిజేపి ఎంపిలు, ఎమ్మెల్యేల సహకారంతో ఓరుగల్లు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అధికార పార్టీనేతలు ఎన్ని కుట్రలు చేసినా చివరకు తమ పార్టీ విజయం కోసం కృషి చేసిన ఓటర్లకు, కార్యకర్త లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, కొలను సంతోష్ రెడ్డి, ఆర్పి జయంత్ లాల్, కొండి జితేందర్ రెడ్డి, డి. అమర్నాథ్, జువ్వాడి నరసింగరావు, అర్చన, భరత్ గౌడ్,బెజ్జంకి పూర్ణచారి, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.





# నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

## పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్ డిమాండ్



బయ్యారం జూన్ 9 మేజర్ న్యూస్ (సూర్య): నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలని పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతకాని రాకేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బయ్యారంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్టీఏ నిర్వహించిన నీట్ రాతపరీక్ష, ఫలితాలపై అనేక అనుమానాలున్నాయని తెలిపారు. ఈ ఫలితాల్లో అవకతవకలు జరిగాయంటూ విద్యార్థులు, తల్లిదండ్రుల్లో అనుమానాలను వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. 720కి 720 మార్కులు రావడమే ఇందుకు నిదర్శనమని వివరించారు. నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేసి,ఫలితాల అవకతవకలపై లోతుగా విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీట్ రాతపరీక్షను మళ్లీ నిర్వహించాలని కోరారు. ఆ ఫలితాలపై అనేక అనుమానాలు, సందేహాలు కలుగుతున్నాయని తెలిపారు. ఈ ఫలితాల్లో 62 మందికి 720కి 720 మార్కులు రావడం, ఒకే కేంద్రంలో ఎనిమిది మందికి పూర్తి మార్కులు రావడం, గ్రేస్ మార్కులు కేటాయించిన తీరు పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. గుజరాత్ కేంద్రంగా ఒక కన్సల్టెన్సీ సంస్థ ఒక్కో విద్యార్థి నుంచి పది లక్షల రూపాయలు తీసుకుని నీట్ ప్రశ్నాపత్రాన్ని లీక్ చేసినట్టు వార్తలొచ్చాయని తెలిపారు. విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోని మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు వంశీ, అభిరామ్, అరుణ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు..

# గ్రూప్ -1 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్








హనుమకొండ, జూలై 9, మేజర్ న్యూస్: గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహిస్తున్న అరుణోదయ డిగ్రీ కాలేజీ, కాకతీయ మహిళా కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల వడ్డేపల్లి లో నిర్వహిస్తున్న గ్రూప్ వన్ పరీక్ష కేంద్రాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. కేంద్రాల్లోని అధికారులతో మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని అన్నారు. అభ్యర్థులకు కల్పించిన వసతులపై అధికారులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షకు 22,665 మంది అభ్యర్థులకు గాను 17, 834 అంటే 78.69 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. జిల్లాలో గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్ష సజావుగా జరిగినట్లు కలెక్టర్ తెలిపారు.

## గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాలను

# పరిశీలించిన కలెక్టర్ పి. ప్రావీణ్య



వరంగల్ టౌన్ , జూన్ 9, మేజర్ న్యూస్: వరంగల్ నగరం లోని హంటర్ రోడ్ లోని గ్రీన్ వుడ్ పాఠశాల, ఫాథర్ కొలంబో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, బిర్లా ఓపెన్ మైండ్ పాఠశాల పరీక్ష కేంద్రాలనుజిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. టిజిపీఎస్సీ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్ -1ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అభ్యర్థుల హాజరును,పరీక్ష కేంద్రంలోని సీసీటీవీల పనితీరును చూశారు. రోల్ నెంబర్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం





చేశారు. పరీక్ష కేంద్రంలో ఉన్న మౌలిక వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు వ్రాసే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడాలని ఇన్విజిరేట్లరకు సూచించారు. 144 సెక్షన్ అమలును, మెడికల్ ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట చీఫ్ సూపరెంటెండెంట్లు, ఇన్విజిలేటర్లు ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో ఈ పరీక్షకు 9902 మంది అభ్యర్థులకు గాను 6622 మంది 72.8 శాతంతో హాజరయ్యారు. జిల్లాలో గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్ష సజావుగా జరిగినట్లు కలెక్టర్ తెలిపారు.



## ఇసుక అక్రమ రవాణా పై ప్రత్యేక తనిఖీలు

### ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన పోలీసులు

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 9 (మేజర్ న్యూస్): ఇసుక అక్రమ రవాణా లారీల అతివేగం నియంత్రించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేసే చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పి అదేశాలతో పస్రా సర్కిల్ పరిధిలో గోవిందరావుపేట, చల్వాయిలో ఇన్స్పెక్టర్ శంకర్ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించగా, ములుగు మండలంలో గట్టమ్మా జంగాలపల్లిలో సిసిఎస్ సిఐ అనుముల శ్రీనివాస్ ఆకస్మిక డ్రైవ్ ను నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇసుక రవాణా చేయడానికి కావలసిన అనుమతులను పరిశీలించారు. ముఖ్యంగా వే బిల్స్ ను తనిఖీ చేశారు. అధిక లోడ్ తో ప్రయాణిస్తున్న ఇసుక లారీలపై చర్యలను తీసుకున్నారు. అధిక లోడ్ తో గాని, సరి అయిన బిల్స్ లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారి పైన కేసులు నమోదు చేస్తామని, లారీ లను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి రోజు ఇసుక లారీ లను తనిఖీ చేయడం జరుగుతుందని, అలాగే లారీలను అనుమతి లేకుండా రోడ్లపైన నిలపరాదని, రోడ్ నియమాలని పాటిస్తూ వాహనాలను నడపాలని తెలియచేసారు. ఇసుక అక్రమ రవాణా పై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని తెలియజేశారు. ఇసుక లారీల అతి వేగం వల్ల నిత్యం ప్రమాదాల సంఖ్య పెరుగుతుంది. ట్రాఫిక్ సమస్య తలెత్తడంతోపాటు సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో లారీల వేగం, ఇసుక అక్రమ రవాణా పై పోలీసుల ప్రత్యేక డ్రైవ్ తో జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఎన్డీఏ కూటమి బలహీన పడింది

## రానున్న రోజులన్ని ఇండియా కూటమివే

## ముందు ముందు బీఆర్ఎస్ పార్టీ మాయమైపోతుంది

## నాకులాన్ని తప్పు పట్టిన వారికి చెంపపెట్టు

## స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, జూన్ 9, మేజర్ న్యూస్ (సూర్య): దేశంలో మోడీ చరిష్మ తగ్గిందని ఎన్డీఏ కూటమి బలహీన పడిందని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.ఆదివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ముందుగాఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధు లకు, నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.లోక్ సభ ఎన్నికల సందర్భంగా కొంత మంది సభ్యత సంస్కారం లేకుండా కడియం కావ్యపై స్థాయిని మరచి నీచమైన ఆరోపణలు చేశారని విమర్శించారు.అయిన ప్రజలు చాలా గొప్ప వారని, ప్రజల చెతుల్లో ప్రజాస్వామ్యం పదిలంగా ఉందన్నారు. ప్రజలు అసత్య ఆరోపణలు చేసిన వారిని పట్టించుకోలేదని కుక్క కాటుకు చెప్పు దెబ్బ మాదిరిగాపార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అత్యధిక మెజారిటీ అందించారని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల నమ్మకం పెరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో ఓటింగ్ శాతం పెరిగిందని దేశంలో బీజేపీ పార్టీకి ఓటింగ్ శాతం తగ్గిందని ఇండియా కూటమి ఓటింగ్ శాతం పెరిగిందన్నారు. దేశ ప్రజలు మోడీ విశ్వసించడం లేదని భక్తి వేరు రాజకీయాలు వేరు అని ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు.రాబోయే రోజులలో ఇండియా కూటమిదే అధికారం, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారన్నారు.బీజేపీ ప్రభుత్వానికి స్థిరత్వంలేదని కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో పదిలంగా ఉందన్నారు. కేసీఆర్ అవగాహన రాహిత్యం ఏంటో బయట పడిందని ఒక్క సిటు కూడా గెలవని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాటలు హాస్యాస్పదమన్నారు.ముందు ముందు బీఆర్ ఎస్ పార్టీ మాయమైపోతుందని ఎద్దేవా చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని నియోజకవర్గ ప్రజలకు జీవితాం తం రుణపడి ఉంటానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే తన ఎజెండా అని అందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపొందడం శుభసూచకమన్నారు. తన పుట్టుక, కులం,మతం,ప్రాంతం గురుంచి బురదలో బొర్రె పందుల్లాంటి కొంత మంది సభ్యత లేకుండా మాట్లాడారని తాను ఆ పందుల జోలికి వెళ్లనని అన్నారు. ఈ నెల 12న మడికొండలోని శ్రీసత్యసాయి కన్వెన్షన్ హాలులో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా మంత్రులు, ఎమ్మెల్యే లు, ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు.కావున స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఇదే ఆహ్వా నంగా భావించి అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయా లని ఆయన కోరారు.ఈ సమావేశంలో మండలాధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి,సీనియర్ నాయకుడు చింత కుంట్ల నరేందర్ రెడ్డి,రైస్ మిల్లర్స్ అసోషి యోషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న,జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి,జిల్లా నాయకులు నాగరబోయిన యాదగిరి,బూర్ల శంకర్,అంబటి కిషన్ రాజు, తెల్లాకుల రా మకృష్ణ, జీడీ రామంచందర్,సింగపురం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సురేష్ కుమార్



భూపాలపల్లి రూరల్ , జూన్ 09: తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్‌బార్ అసోసియేషన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరిగా భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్ని కైన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని రంగారెడ్డి జిల్లా కోర్టులో తెలం గాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్‌బార్ అసోసియేషన్స్ సమావేశం నిర్వహిం చారు. సమావేశంలో భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా భూపాలపల్లి బార్ అసోసియేషన్ కార్యదర్శి బల్ల మహేందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికై న్నారు. ఈ సందర్భంగా కూనూరు సురేష్ కుమార్ ను, బల్ల మహేం దర్‌లను అసోసియేషన్స్ సభ్యులు, న్యాయవాదులు అభినందించారు.

# ప్రశాంతంగా గ్రూప్ 1 పరీక్షలు



## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

గణపురం జూన్ 09 మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో గ్రూప్ వన్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.గణపురం జడ్పిహెచ్ఎస్ లో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పరిశీలించారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్ అనుమతి లేకపోవడంతో కలెక్టర్ సెల్ ఫోన్ ను తన వాహనంలో ఉంచి కేంద్రంలోకి వెళ్లారు. గ్రూప్-1 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆయన పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. అభ్యర్థులు, సిబ్బంది హాజరు గురించి ముఖ్య పర్యవేక్షకులను అడిగి తెలుసుకున్నారు. బయో-మెట్రిక్ హాజరు సేకరణ కోసం ప్రత్యేకంగా నియమించబడిన ఇన్విజిలేటర్లను బయో-మెట్రిక్ సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ప్రాథమిక చికిత్స వసతులతో కూడిన ఏ.ఎన్.ఎం బృందాలు అందుబాటులో ఉన్నారా లేదా అని గమనించారు. అభ్యర్థుల హాల్ టికెట్లను ఆధార్ కార్డుతో సరిచూసిన తదుపరి అభ్యర్థులను మెయిన్ గేట్ వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి కేంద్రంలోనికి అనుమతించడం జరిగిందని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేనందున అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లలతో క్షుణ్ణంగా తనిఖీ చేశామన్నారు. కలెక్టర్ ఆయా పరీక్షా కేంద్రంలోని గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు ఏర్పాటు చేసిన సదుపాయాలను గమనించి ముఖ్య పర్యవేక్షకులకు పలు సూచనలు చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తు.చ తప్పక పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్ష జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేశామని అన్నారు. పరీక్ష సమయం ముగిసేంత వరకు అభ్యర్థులు బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. కాగా, జిల్లాలో 74.47 శాతం జరిగినట్లు తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 17 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 4473 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 3331 మంది హాజరయ్యారని, 1142 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ నుండి కట్టుదిట్టమైన పోలీసు భద్రత నడుమ ఆయా రూట్ల వారీగా ప్రశ్న పత్రాలు, ఇతర సామాగ్రిని పరీక్షా కేంద్రాలకు సకాలంలో తరలించామని, ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష కొనసాగగా, పరీక్ష ముగిసిన అనంతరం అభ్యర్థుల ఓ.ఎం.ఆర్ షీట్లు, ఇతర మెటీరియల్ ను నిబంధనలకు అనుగుణంగా సీల్ వేసి, పోలీస్ భద్రత, పటిష్ఠ ఎస్కార్ట్ తో తిరిగి స్ట్రాంగ్ రూమ్ కు తరలించనున్నట్లు కలెక్టర్ భవేష్ మిశ్రా పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం పరీక్ష నిర్వహణకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, సజావుగా ప్రిలిమ్స్ పరీక్ష ముగిసినట్లు ఆయన తెలిపారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, జిరాక్స్ సెంటర్లను మూసివేయించామని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.